# అస్థి పంజరం నవ్వింది



శ్రీ. కె. సభా

ఆ మహాపట్నంలో, సువిశాల పురవీధుల్లో, అనంతాకాశంలోని స్వాతంత్ర్య జ్యోతిర్మయాలతికలతోరణాల వెండి వెలుగుల్లో విజయ పవన వీచీతరంగ డోలికల కదలికలో శృంగార ప్రపూర్ణ సౌందర్య సమ్మిళిత పసిడి కాంతులను చిమ్ముతూ, మంగళాన్వితమై జేగీయ మానంగా ఎగురుతున్నది నవపతాక.

అదే అఖండ భరతఖండానికంత పూజార్హమై ధర్మచక్ర సమన్వితమై మెగురుతున్న జాతీయపతాక.

నులితరగల తెలివెలుగుల సుగంధ పరిమళ సంభరిత మల్లెపూలతేరులో ఊరేగుతున్నాడు నాయకుడు.

అతడు నాయకుడో, వినాయకుడో, కాముకుడో, కులతత్వ విషభీజకారకుడో, స్వార్థ సంకుచిత స్వభావ మానవ రక్కసుడో ప్రజలెరుగుదురు...

అయినా...ఆనాడు స్వాతంత్ర్యదినం. శతాబ్దాల బానిసశృంఖలాలు తెగిపోయిన పర్వదినం. స్వాతంత్ర్య భానోదయ శుభక్షణం.

అందుకే ప్రజలందరూ ఆనందసాగరంలోని ఔన్నిత్య తరంగాలడోలికల్లో వూగిపోతున్నారు...

కానీ ... కానీ ... ఆ మహాపట్నంలోనే...ఆ విద్యుల్లతాపంక్తుల శోభలోనే ఆ మహోత్సవ సౌందర్య దృశ్య ప్రపూర్ణ స్వర్గసీమలోనే ఆవీధి చివర మురుగుకాల్వ దరిలో చింకిగోనెపై మూలుగుతున్నదొక అస్తిపంజరం...

ఆ ఎముకల ప్రోవురోగంతో బాధపడుతోంది...ఆ రోగాన్ని మరపించే ఔషధాన్ని సృష్టించగలిగిననాడే శాంతి...అదే ఆకలి......

అబ్బా!

ఎంత దారుణం!

స్వాతంత్ర్య నవ భారత తొలివెలుగులో చీకటి గోళమా?

అనంత రుధిరసాగర ప్రతిఫల స్వాతంత్ర్య నందనోద్యానంలో మ్రోడువారిన వృక్షాలా?

ఎందుకీ ఉత్సాహం?

ఎందుకీ కోలాహలం?

కఠోర ఉపవాసావలంబియై మానముద్రవహించిన మహాత్ముని భావం యేమై వుంటుంది!

ప్రపంచంలో పీడితమానవు డొక్కడున్నా అది వాస్తవిక స్వాతంత్ర్యం కాదన్న జవహరుబాబు సూక్తిలో ఎంత అర్థముంది!

ఆ అస్థిపంజరం కళ్లు తెరచింది. ధగధగ లాడే ఆ వెలుగులో పూలతేరి కిరువేపులా పోలీసుదళాలు జాతీయ పతాకాలతో వూరేగుతున్నై?

ఎంత మార్పు.

కానీ...ఆ తేరులో వూరేగుతున్న మహా పురుషుడెవరు?

అతడా...అతడే...ఈ రోజున నాయకుడా!

ఆ మానవ రాక్షసుడెందరి జీవితాలను బలితీసుకున్నాడో...ఎందరి అమాయక రైతుల పొలాలన్ని కాజేశాడో ఎందరి కూలీల రక్తాన్ని త్రాగేడో ఎందరి నిరుపేదల మాంసాన్ని నంజుకున్నాడో. ఆ అస్థి పంజరానికి తెలుసు.

ఆ పాత విషాదగాధలన్ని స్మరణకొచ్చినై......

ఈ నాడతడు నాయకుడెలాగయ్యాడు?

డబ్బు... డబ్బు... డబ్బా... కారణం? అహాహ్హా........అస్థి పంజరం పెక్కున నవ్వింది.........

ఆ నవ్వుతో ఆయాసం...ఆ వేదన...

ఆకలి...దాహం......

ఇంకేముంది?

Happy Deepavali Greetings To All Our Patrons & Customers!

OUR PROGRESS

1935 1947

MADURA
LAKSHMI
READYMADE GARMENTS

12 YEARS OF SINCERE SERVICE IN READYMADE DRESS MANUFACTURING....

"LAKSHMI" READYMADE Mfg., Co., MADURA.
ESTD. 1935.

*Sales Depots at :*
MADURA, MADRAS, TANJORE,
KUMBAKONAM & BEZWADA.

WANTED AGENTS & STOCKISTS IN UNREPRESENTED AREAS